వీలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలుబడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492



www.prajaswecha.com

# ప్రజా స్వేచ్ఛ

PRAJA SWECHA

రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక






| హైదరాబాద్ | సంచిక : 1 | సంపుటి : 94 | ఎడిటర్ : తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి | సెప్టెంబర్ 2024 | వెల : రూ 10/- |
|---|---|---|---|---|---|




# సీతారాం ఏచూరి ఇక లేరు..

నింగికేగిన మరో రాజకీయ ధృవతార

సిపిఎం దిగ్గజనేత సీతారాం ఏచూరీ కన్నుమూత

ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్‌తో ఎయిమ్స్‌లో కన్నుమూత

సంతాపం ప్రకటించిన సిపిఎం పొలిట్ బ్యూరో

పలువురు ప్రముఖుల సంతాపం...

న్యూఢిల్లీ,

మాటల్లో మెతకదనం..భావంలో తీవ్రత..మృదు స్వభావం ఆయన సొంతం. మెతకగా ఉన్నట్లు కనిపించినా...దేశం కోసం పాటుపడే ఆయన అతురత చురకత్తిలా -మిగతా 2 లో







## తెలంగాణ విమోచనపై రేవంత్ వెనకడుగు

ఎవరికి భయపడి ఈ నిర్ణయం తీసుకున్నారు

కేసిఆర్‌కు నీకు తేడా లేదని రుజువయ్యింది

సిఎం రేవంత్ తీరుపై మండిపడ్డ కేంద్రమంత్రి బండి

హైదరాబాద్,

తెలంగాణ విమోచన దినోత్సవం నిర్వహించడంలో రేవంత్ రెడ్డి భయపడుతున్నారని కాంగ్రెస్ ప్రజా పాలనపై కేంద్రమంత్రి బండి సంజయ్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. -మిగతా 2 లో

## సీపీ కార్యాలయం ముందు బీఆర్ఎస్ ధర్నా

హరీష్ రావు సహా పలువురు నేతల అరెస్ట్



హైదరాబాద్,

సీపీ కార్యాలయం ముందు ఆందోళనకు దిగిన భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావుతో పాటు పలువురు నేతలను పోలీసులు అరెస్టు చేశారు. ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి ఇంటిపై దాడి చేసిన వారిని -మిగతా 2 లో



## హైకోర్టులో తెలంగాణకు ఊరట

విద్యుత్ కొనుగోళ్ల బిడ్‌లో పాల్గొనేలా ఆదేశం

హైదరాబాద్, బీఆర్ఎస్ హయాంలో చత్తీస్‌గఢ్ నుంచి విద్యుత్ కొనుగోళ్ల వ్యవహారంపై తెలంగాణ ప్రభుత్వం హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేసింది. ఈ వ్యవహారంలో తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టులో ఊరట లభించింది. విద్యుత్ కొనుగోళ్లకు సంబంధించి బకాయిల చెల్లింపుపై గత -మిగతా 2 లో



## 17న ప్రజాపాలన దినోత్సవం

పబ్లిక్ గార్డెన్‌లో జెండా ఆవిష్కరించనున్న సిఎం

ఏర్పాట్లను సమీక్షించిన సిఎస్ శాంతికుమారి

హైదరాబాద్,

తెలంగాణ విమోచన దినం..సందర్భంగా ఈనెల 17వ తేదీన నిర్వహించే ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి ఉదయం హైదరాబాద్ పబ్లిక్ గార్డెన్ లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తారు. ఈ మేరకు ఏర్పాట్లపై అధికారులతో రాష్ట్ర -మిగతా 2 లో




## కౌశిక్ రెడ్డి..గాంధీల మధ్య సవాళ్లు ప్రతిసవాళ్లు

ఇద్దరి ఇంటి వద్దా భారీ బందోబస్తు ఏర్పాటు


తన ఇంటికి వస్తానని రానందుకు గాంధీ విమర్శలు

అనుచరులతో కలసి నేరుగా పాడి ఇంటికి గాంధీ

ఇరువర్గాల మొహరింపుతో ఉద్రిక్తత

హైదరాబాద్,

బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి.. కాంగ్రెస్‌లోకి మారిన ఎమ్మెల్యే అరికపూడి గాంధీ మధ్య సవాళ్లు, ప్రతిసవాళ్ల వ్యవహారం రాజకీయంగా రచ్చకు దారితీసింది. నగరంలోని మాదాపూర్‌లో ఉన్న ఎమ్మెల్యే పాడి -మిగతా 2 లో



## జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

ఢిల్లీ జర్నలిస్టులతో సిఎం రేవంత్ రెడ్డి

న్యూఢిల్లీ,

జర్నలిస్టుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకుంటున్న నిర్ణయాలకు ఢిల్లీ తెలుగు జర్నలిస్టులు కృతజ్ఞతలు తెలిపారు. .ఢిల్లీ కేంద్రంగా పనిచేస్తున్న తెలుగు జర్నలిస్టులు న్యూ ఢిల్లీలో పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి రేవంతర్ రెడ్డి ని గురువారం కలిశారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన -మిగతా 2 లో

## బీజేపీ పాలిత రాష్ట్రాల్లో అత్యాచార ఘటనలు



ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుగా ఉంటోంది

ఘాటుగా విమర్శలు గుప్పించిన రాహుల్



న్యూఢిల్లీ,

బీజేపీ పాలిత రాష్ట్రాల్లో అత్యాచార ఘటనలు రోజురోజుకు పెరిగిపోతున్నా ఆ పార్టీ మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని లోక్‌సభపక్ష నేత, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శించారు. మధ్యప్రదేశ్‌లో ట్రైనీ ఆర్మీ మహిళపై జరిగిన -మిగతా 2 లో

## కౌశిక్‌ను టార్గెట్ చేసిన కాంగ్రెస్

కౌశిక్ రెడ్డి ఇంటిపై కాంగ్రెస్ నేతలు దాడి దారుణం

ఇది ముమ్మాటికీ హత్యాయత్నమే అన్న కేటీఆర్

హైదరాబాద్,

బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఇంటిపై కాంగ్రెస్ నేతలు దాడి చేయటాన్ని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా ఖండించారు. పట్టపగలే ఒక ఎమ్మెల్యే ఇంటికి వెళ్లి హత్యాయత్నానికి ప్రయత్నిస్తున్నారంటే రాష్ట్రంలో అసలు లా అండ్ ఆర్డర్ ఉందా? అని కేటీఆర్ ప్రశ్నించారు. కౌశిక్ రెడ్డిని గృహ నిర్బంధంలో ఉంచి పోలీసుల సాయంతో అరికెపూడి -మిగతా 2 లో





# సీతారాం ఏచూరి ఇకలేరు...

(మొదటి తరువాయి)

ఉండేది. సమస్య ఎక్కడ ఉన్నా పరుగెత్తే ప్రవాహం ఆయన నైజం. చిన్న వయసులోనే రాజకీయాల్లో ఆరితేరారు. వామపక్షభావజాలం అనుణువణువూ నింపుకున్న ఏచూరి..నిరంతరం భారత ఆర్థిక అభివృద్ధి కోసం తపించేవారు. ఆయనే సీతారం ఏచూరి. ఇంతటి మహోన్నతుడు భారత రాజకీయాల్లో తనకంటూ ఓ చరిత్ర లిఖించుకున్నారు. అత్యంతం పిన్నవయసులోనే దేశంలో అత్యున్నత స్థానానికి ఎదిగిన తెలుగు బిడ్డ. సీపీఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి(72) కన్నుమూశారు. ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్ కారణంగా ఢిల్లీ ఎయిమ్స్‌లో చికిత్స పొందుతూ గురువారం మధ్యాహ్నం 3.30 గంటలకు తుదిశ్వాస విడిచారు. ఊపిరితిత్తుల ఇన్‌ఫెక్షన్‌తో ఢిల్లీ ఎయిమ్స్‌లో కొద్ది వారాలుగా చికిత్స పొందిన ఆయన ఆరోగ్యం విషమించడంతో తుదిశ్వాస విడిచారు. ఆయన మృతితో భారత రాజకీయాల్లో ఓ ధృవతార నింగికేగింది. ఆయన మృతికి ప్రధాని మోడీ, రాహుల్ గాంధీ, సిపిఎం పోలిట్ బ్యూరో సమా పలువురు నేతలు సంతాపం ప్రకటించారు. ఆర్థికవేత్త, సామాజిక కార్యకర్త, కాలమిస్ట్‌గా గుర్తింపు పొందిన ఏచూరి.. 1992 నుంచి పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడిగా ఉన్నారు. 2005 నుంచి 2017 వరకు రాజ్యసభ సభ్యుడిగా కొనసాగారు. 32 ఏళ్లుగా సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యుడిగా కొనసాగు తున్న ఏచూరి 2015లో ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. 2005 - 2017 వరకు బెంగాల్ నుంచి రాజ్యసభ సభ్యుడిగా పని చేశారు. ఆయన పూర్తిపేరు ఏచూరి సీతారామరావు. 1952 ఆగస్టు 12 చెన్నైలో వైదేహి బ్రాహ్మణులైన సర్వేశ్వర సోమయాజులు ఏచూరి,కల్పకం దంపతులకు జన్మించారు. తండ్రి సర్వేశ్వర సోమయాజులు ఏచూరి ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ కార్పొరేషన్లో ఇంజినీర్‌గా పని చేశారు. తల్లి కల్పకం ఏచూరి ప్రభుత్వ అధికారిగా ఉండేవారు. ఏచూరి బాల్యం ఎక్కువగా హైదరాబాద్‌లోనే సాగింది. భాగ్యనగరంలోని అల్ సెయింట్స్ హైస్కూల్లో ఆయన మెట్రిక్యులేషన్ పూర్తి చేశారు. అనంతరం ఢిల్లీకి వెళ్లి ప్రెసిడెంట్స్ ఎస్టేట్ స్కూల్లో చేరారు. 1970లో సీబీఎస్సీ సెకండరీ పరీక్షలో ఆల్ ఇండియా ర్యాంకర్‌గా నిలిచారు. సెయింట్ స్టీఫెన్స్ కాలేజీలో ఎకనామిక్స్‌లో బీఏ పూర్తి చేశారు. జేఎన్‌యూ నుంచి ఎంఏ పట్టా పొందారు. అనంతరం అక్కడే పీహెచ్డీ కోర్సులో చేరారు. అయితే అప్పటికే దేశవ్యాప్తంగా ఎమ్జ్గ÷న్సీ విధించడం.. ఏచూరీని అరెస్ట్ చేయడంతో పీహెచ్‌డీని కొనసాగించలేకపోయారు. సీతారం ఏచూరి రెండు వివాహాలు చేసుకున్నారు. ఆయన మొదటి భార్య ఇంద్రాణి మజుందార్ కాగా.. జర్నలిస్టు సీమా చిత్తీ రెండో భార్య. ఏచూరి రెండో భార్య సీమా చిస్తీ జర్నలిస్టు. తన భార్య తనకు ఆర్థికంగా సహకరిస్తుందని ఏచూరి ఒకసారి చెప్పారు. మొదటి భార్యకి ఒక కుమార్తె, కుమారుడు సంతానం ఉండేది. అయితే కుమారుడు ఆశిష్.. 2021 ఏప్రిల్ 22న కొవిడ్‌తో మరణించారు. తప్పు జరిగితే సహించలేని మనస్థత్వం ఏచూరిది. అందుకే చిన్నప్పటి నుంచే రాజకీయాల్లోకి రావాలనే కుతూహలం ఉండేది. విద్యార్థిగా ఉన్నప్పుడే ఎస్ఎఫ్ఎస్ఐ నేతగా 1974లో సీతారాం ఏచూరి రాజకీయ ప్రస్థానం ప్రారంభమైంది. 1975లో జేఎన్‌యూ విద్యార్థిగా ఉన్నప్పుడు కమ్యూనిస్టు భావజాలానికి ఆకర్షితులై సీపీఎంలో చేరారు. మాజీ ప్రధాని ఇందిరా గాంధీ విధించిన ఎమర్జెన్సీ బాధితుల్లో ఏచూరీ కూడా ఒకరు. ఎమర్జెన్సీ సమయంలో ఆయన్ని పోలీసులు అరెస్ట్ చేశారు. జేఎన్‌యూ విద్యార్థి సమాఖ్యకు ఏచూరి మూడుసార్లు అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. సీపీఎం మాజీ ప్రధాన కార్యదర్శి ప్రకాశ్ కారత్‌తో కలిసి జేఎన్‌యూను వామపక్షాలకు కంచుకోటగా మార్చారు. అనంతరం ఎస్ఎఫ్ఎస్ఐ ప్రధాన కార్యదర్శిగా, అధ్యక్షుడిగా పనిచేశారు. 1984లో సీపీఎం కేంద్ర కమిటీలో చేరారు. 1990లో పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడిగా, 2005లో వెస్ట్ బెంగాల్ నుంచి తొలిసారి రాజ్యసభకు ఎన్నికయ్యారు. 2015లో విశాఖపట్నంలో జరిగిన 21వ సీపీఎం మహాసభల్లో పార్టీ ఐదో ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కేరళ విప్లవ సూర్యుడు వీఎస్ అచ్యుతానందన్‌కి ఏచూరి అత్యంత సన్నిహితుడు. ప్రజా సమస్యలు, ఇతర అంశాలపై గళం విప్పుతూ.. ఎగువ సభలో సీతారాం ఏచూరి గుర్తింపు పొందారు. 1996లో యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వం కోసం 'కామన్ మినిమమ్ ప్రోగ్రామ్' ముసాయిదాను రూపొందించడం లో మాజీ కేంద్ర మంత్రి పి.చిదంబరంతోపాటు ఏచూరి కీలకంగా వ్యవహరించారు. 2004లో యూపీఏ సంకీర్ణ ప్రభుత్వ నిర్మాణంలోనూ ముఖ్య భూమిక పోషించారు.

# కౌశిక్ రెడ్డి..గాంధీల మధ్య సవాళ్లు ప్రతిసవాళ్లు

(మొదటి తరువాయి)

కౌశిక్ రెడ్డి ఇంటికి అరికపూడి గాంధీ తన అనుచరులను వెంటబెట్టుకొని వెళ్లారు. దీంతో అక్కడ రచ్చరచ్చ జరిగింది. కౌశిక్ ఇంట్లోకి వెళ్లేందుకు అనుమతివ్వాలంటూ గాంధీ అనుచరులు, కాంగ్రెస్ కార్యకర్తలు పోలీసులతో వాగ్వాదానికి దిగారు. పోలీసులను తోసుకొని

లోపలకు వెళ్లే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో ఇరు పార్టీల నేతలు, కార్యకర్తలు పరస్పరం దాడులు చేసుకున్నారు. కౌశిక్ రెడ్డి, బీఆర్ఎస్ నేతలపై కోడిగుడ్లు, టమాటాలు విసిరినట్టుగా తెలుస్తోంది. ఆయన ఇంటి అద్దాలు కూడా పగిలినట్టుగా సమాచారం. ఊహించని పరిణామంతో అక్కడ బీతావాహ పరిస్థితి నెలకొంది.కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలి రావడంతో నియంత్రించడం పోలీసులకు కూడా కాస్త కష్టంగా మారింది. అయినప్పటికీ పోలీసులు అరికపూడి గాంధీని అదుపులోకి తీసుకున్నారు. ఆయనను ఇంటికి తరలించారు. పాడి కౌశిక్ రెడ్డి తన ఇంటికి వస్తానని రాలేదు కాబట్టే తాను ఆయన ఇంటికి వెళ్లానని గాంధీ అన్నారు. నా ఇంటికి నువ్వు రాలేకపోయావ్.. నేనే మీ ఇంటికి వచ్చా. కౌశిక్ రెడ్డి ఒక బ్రోకర్. కౌశిక్ రెడ్డి వచ్చాక బీఆర్ఎస్ నాశనమైంది. అతడి వల్లే పార్టీ ఓడిపోయిందని అన్నారు. తన ఇంటిపై ఎమ్మెల్యే అరికపూడి గాంధీ అనుచరులు దాడికి పాల్పడిన ఘటనపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి స్పందించారు. గాంధీ తన రౌడీలను తీసుకొని నా ఇంటి మీదకు వచ్చాడు. నాపై హత్యాయత్నం చేశారు. పోలీసులే దగ్గరుండి దాడి చేయించారు. ఈ చర్యకు కచ్చితంగా ప్రతిచర్య ఉంటుంది. రేపు ఏం జరుగుతుందో మీరు చూస్తారు. రేపు కచ్చితంగా అరికపూడి గాంధీ ఇంటికి వెళ్లి తీరుతా' అని అన్నారు. దాడి ఘటనకు ముందు కౌశిక్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూఅరికపూడి గాంధీపై మండిపడ్డారు. 'బ్రోకర్‌వి నువ్వా నేనా.. టీడీపీలో గెలిచి బాబును మోసం చేశావు.. బీఆర్ఎస్‌లో గెలిచి కేసీఆర్‌ను మోసం చేశావు' అని నిందించారు. 'మిస్టర్ గాంధీ గుర్తు పెట్టుకో.. సీఎం అవుతానని చెప్పుకున్న ఈటెలను బొంద పెట్టిన మగాణ్ణి నేను.. తెలంగాణ గడ్డ మీద పుట్టిన బిడ్డను అంటూ హెచ్చరికలు జారీ చేశారు. 'ఎక్కడ నుంచో వచ్చి నాకు సవాల్ చేస్తే ఊరుకుంటానా?' అంటూ కౌశిక్ రెడ్డి మండిపడ్డారు. రేపు ఉదయం 11గంటలకు మా మేడ్చల్ జిల్లా అధ్యక్షుని నాయకత్వంలో గాంధీ ఇంటికి వెళతామని కౌశిక్ రెడ్డి తెలిపారు. జిల్లా బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు అంతా రావాలని పిలుపునిస్తున్నానన్నారు. కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు అనుమతితో చెబుతున్నానన్నారు. 'నీకు నాకు ఏమైనా తగాదాలు ఉన్నాయా? నీకు నాకు ఏం పంచాయితీ? బీఆర్ఎస్ బి ఫామ్ మీద గెలిచి కాంగ్రెస్ లోకి వెళ్లడానికి సిగ్గు అనిపించడం లేదా?' అని ప్రశ్నించారు. మగాడివి ఐతే రాజీనామా చేసి మళ్లీ గెలువాలంటూ కౌశిక్ రెడ్డి సవాల్ విసిరారు. అక్కడే మీ బలం, మా బలం ఏంటో తేల్చుకుందామన్నారు. అప్పుడు మొనగాడివి అని ఒప్పుకుంటానని కౌశిక్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్‌లో ఉంటే తెలంగాణ భవన్‌కు రావాలంటూ పాడి కౌశిక్ రెడ్డి సవాల్ విసిరారు. గాంధీ ఇంటికి బయలుదేరుతా అనగానే తన ఇంటి చుట్టూ కంచెలు వేశారని కౌశిక్ రెడ్డి విమర్శించారు. తనను ముందస్తుగా అరెస్ట్ చేశారన్నారు. బీఆర్ఎస్ పార్టీలో ఉన్నప్పుడు తాను కూడా గాంధీకి సహచర ఎమ్మెలేనేనని అన్నారు. ఇద్దరం ఒకే పార్టీలో ఉంటే ఇద్దరం కలిసి బీఆర్ఎస్ భవన్‌కు వెళతామన్నానని.. దానికి గాంధీ ఎందుకు ఉలిక్కిపడుతున్నారని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పార్టీ మారనప్పుడు బీఆర్ఎస్ పార్టీ జెండా పెట్టుకోవడానికి ఎందుకు అభ్యంతరం అని నిలదీశారు. కాంగ్రెస్ పార్టీలో చేరానన్నది మీరే కదా? అని ప్రశ్నించారు. అలాంటప్పుడు మీకెందుకు అంత భయం అవుతుందని నిలదీశారు. ఎప్పుడూ కేసీఆర్ వ్యక్తిగతగా ఏ ఎమ్మెల్యేలకు కండువాలు కప్పలేదని అలా నిరూపిస్తే రాజీనామా చేస్తానని అన్నారు.

## బీజేపీ పాలిత రాష్ట్రాల్లో అత్యాచార ఘటనలు

(మొదటి తరువాయి)

అత్యాచార ఘటనను ఉద్దేశిస్తూ ఆయన ఎక్స్‌లో ఓ పోస్ట్ చేశారు. 'ట్రైనీ ఆర్మీ అధికారులపై దాడి, వారి స్నేహితురాలిపై అత్యాచారం సమాజాన్ని సిగ్గుపడేలా చేసింది. బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో శాంతిభద్రలు కరవయ్యాయి. మహిళలపై రోజురోజుకు పెరుగుతోన్న నేరాలపట్ల బీజేపీ ప్రదర్శిస్తోన్న ప్రతికూల వైఖరి ఆందోళన కలిగిస్తోంది. అధికార యంత్రాంగం వైఫల్యం వల్లే నేరస్థులు ఇలాంటి పనులకు పూనుకుంటు న్నారు. ఈ నేరాలు అమ్మాయిల స్వేచ్ఛ, ఆకాంక్షలకు అడ్డంకిగా మారతాయి. దేశ జనాభాలో సగ భాగమైన ఆడపిల్లలపై ఇలాంటి ఘటనలు జరుగుతున్నా.. ఇంకా ఎంతకాలం కళ్లుమూసుకొని ఉంటారని రాహుల్ ప్రశ్నించారు. మధ్యప్రదేశ్‌కు చెందిన ఆర్మీ అధికారులు మోవ్ ఆర్మీ కాలేజీలో శిక్షణ పొందుతున్నారు. అధికారులు ఇద్దరూ మధ్యాహ్న సమయంలో మహిళా స్నేహితులతో కలిసి ఛోటీ జామ్‌లోని ఫైరిరగ్ రేంజ్‌కు వెళ్లారు. అయితే వారిని అకస్మాత్తుగా 8 మంది వ్యక్తులు పిస్టల్స్, కత్తులు, కర్రలతో చుట్టుముట్టారు. డబ్బు, నగలు, వస్తువులు దోచుకోవడానికి వచ్చిన దుండగులు ఇద్దరు ట్రైనీ అధికారులను దారుణంగా కొట్టారు. ఒక ఆఫీసర్‌ని, ఒక మహిళను బందీలుగా మార్చుకున్న దుండగులు.. మరో అధికారిని, ఒక మహిళను వదిలిపెట్టి రూ.10 లక్షలు తీసుకొచ్చి బందీలుగా ఉన్నవారిని విడిపించుకోవాలని డిమాండ్ చేశారు. దీంతో వారి చెర నుంచి బయటపడ్డ ఆర్మీ అధికారి వేగంగా తన ఆర్మీ యూనిట్ వద్దకు వెళ్లి విషయాన్ని కమాండింగ్ అధికారికి చెప్పారు. అదే సమయంలో డయల్-100 ద్వారా పోలీసులకు కూడా సమాచారం అందించారు. దీంతో హుటాహుటిన పోలీసులు, సైనిక అధికారులు ఘటనా స్థలానికి బయలుదేరి వెళ్లారు. అయితే వాహనాలను ముందుగానే గమనించిన దుండగులు అక్కడి నుంచి పరారయ్యారు. బాధితులు నలుగురినీ వైద్య పరీక్షల కోసం ఆసుపత్రికి తరలించారు. ఇద్దరు ఆర్మీ అధికారులకు గాయాలు అయ్యాయని వైద్యులు తెలిపారు.

# కౌశిక్‌ను టార్గెట్ చేసిన కాంగ్రెస్

(మొదటి తరువాయి)

గాంధీ అనుచరులు రెచ్చిపోయి దాడులకు పాల్పడటమేమిటని అన్నారు. రాష్ట్రాన్ని ఫ్యాక్షనిజం, రౌడీయిజానికి అడ్డాగా మార్చేస్తుండటం చూస్తుంటే బాధేస్తుందని అన్నారు. ఇది కచ్చితంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేయించిన దాడేనని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. త కొన్ని రోజులుగా ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ, పార్టీ ఫిరాయింపులకు పాల్పడిన ఎమ్మెల్యేలపై న్యాయపోరాటం చేస్తున్న కౌశిక్ రెడ్డిని ఈ ప్రభుత్వం టార్గెట్ చేసిందని అన్నారు. కావాలనే తనపై అక్రమ కేసులు, హత్యాయత్నాలకు పాల్పడి బెదిరించే ప్రయత్నం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి ఉడుత ఊపులకు బీఆర్ఎస్ బెదరదని కేటీఆర్ స్పష్టం చేశారు. దాడికి పాల్పడిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. కౌశిక్ రెడ్డిని చంపే కుట్ర చేస్తున్నారని ఆయనకు ఏమైనా జరిగితే ప్రభుత్వమే బాధ్యత వహించాలని అన్నారు. అరికెపూడి గాంధీ ఇంటికి వెళ్తానన్న కౌశిక్ రెడ్డిని గృహ నిర్బంధంలో ఉంచిన పోలీసులు.. అరికెపూడి గాంధీని మాత్రం కౌశిక్ రెడ్డి ఇంటికి వచ్చేందుకు ఎలా అనుమతించారని కేటీఆర్ ప్రశ్నించారు. వందల మంది రౌడీలు కోడిగుడ్లు, రాళ్లతో దాడులు చేశారంటే పక్కా ముందస్తుగా ఎ÷-లాన్ చేసే ఈ దాడి చేశారని కేటీఆర్ అన్నారు. పూర్తిగా ప్రభుత్వం, పోలీసుల సహకారంతో కౌశిక్ రెడ్డిపై దాడి చేసే ప్రయత్నం జరిగిందన్నారు. ఇలాంటి చిల్లర చేష్టలకు పాల్పడుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని చూస్తుంటే జాలేస్తోందని అన్నారు.

# తెలంగాణ విమోచనపై రేవంత్ వెనకడుగు

(మొదటి తరువాయి)

ఎవరికి భయపడి ఈ నిర్ణయం తీసుకున్నారని ప్రశ్నించారు. తెలంగాణ సమాజానికి జవాబు చెప్పాలన్నారు. కేసీఆర్... రేవంత్ రెడ్డి సేమ్ టు సేమ్ అంటూ వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వానికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి అస్సలు తేడా లేదని ఎద్దేవా చేశారు. సెప్టెంబర్ 17పై సీఎం రేవంత్ రెడ్డి మాట మార్చటం సిగ్గుచేటన్నారు. ఆరు గ్యారంటీలను డైవర్ట్ చేయటానికే హైడ్రా పేరుతో డ్రామా ఆడుతున్నారని మండిపడ్డారు. ప్రజా పాలన దినోత్సవం కాదని... విమోచన దినోత్సవాన్ని అధికారికంగా జరపాలని డిమాండ్ చేశారు. రైతులను నడ్డి విరచటమే కాంగ్రెస్ ప్రజ పాలన అంటూ వ్యాఖ్యలు చేశారు. నిరుద్యోగులను మోసం చేయటమే కాంగ్రెస్ ప్రజాపాలన అని విమర్శించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కొట్టుకోవటమే ప్రజాపాలన అని అన్నారు. విదేశాల్లో భారతదేశంపై రాహుల్ గాంధీ వ్యాఖ్యలు సిగ్గుచేటన్నారు. టెర్రరిస్టులతో రాహుల్ గాంధీకి సంబంధాలున్నాయని ఆరోపించారు. ఎలక్షన్ కమిషన్ బీజేపీ కంట్రోల్‌లో ఉంటే 500 ఎంపీ సీట్లు గెలుచుకునేవాళ్ళమని తెలిపారు. సిక్కులను ఊచకోత కోసిందే రాహుల్ గాంధీ కుటుంబం అంటూ కేంద్రమంత్రి బండి సంజయ్ విరుచుకుపడ్డారు.

## హైకోర్టులో తెలంగాణకు ఊరట

(మొదటి తరువాయి)

కొంతకాలంగా వివాదం కొనసాగుతోంది. బకాయిలు చెల్లించకపోవడంతో విద్యుత్ కొనుగోలు బిడ్‌లో తెలంగాణ డిస్కమ్‌లు పాల్గొనకుండా నేషనల్ డిస్పాచ్ సెంటర్ అడ్డుకుంది. రూ.261 కోట్ల బకాయిలు చెల్లించాలని పవర్ గ్రిడ్ ఫిర్యాదు చేసింది. గురువారం ఉదయం నుంచి తెలంగాణ డిస్కంలను విద్యుత్తు కొనుగోలుకు బిడ్లు వేయకుండా పవర్ ఎక్చేంజీలు నిలిపివేశాయి. విద్యుత్ కొనుగోలు బిడ్‌లో పాల్గొనకుండా అడ్డుకున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేసింది. ట్రాన్స్ కో-జెన్ కో సీఎండీ రోనాల్డ్ రాస్ వాదనల కోసం హైకోర్టుకు వెళ్లారు. విచారణ జరిపిన ఉన్నత న్యాయస్థానం నేషనల్ లోడ్ డిస్పాచ్ సెంటర్ నిర్ణయంపై మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణ ప్రభుత్వాన్ని విద్యుత్ బిడ్డింగ్‌కు అనుమతించాలని ఎన్‌ఎల్‌డీసీని ఆదేశించింది. దీంతో విద్యుత్ కొనుగోలు బిడ్డింగ్‌లో పాల్గొనేందుకు ప్రభుత్వానికి అడ్డంకి తొలగింది. ఛత్తీస్‌గఢ్ నుంచి విద్యుత్‌ను తెచ్చుకునేందుకు గత ప్రభుత్వం పవర్‌గ్రిడ్ కార్పొరేషన్‌తో విద్యుత్ సరఫరా కోసం కారిడార్‌ను బుక్ చేసింది. ఈ కారిడార్ వివాదం ఇప్పుడు తెలంగాణ డిస్కంల మెడకు చుట్టుకుందని అధికారులు చెబుతున్నారు. గత ప్రభుత్వం కారిడార్లను ముందుగానే బుక్ చేసుకుందని, కేవలం 1000మెగా వాట్ల కారిడార్ సరిపోతుండగా.. అవసరం లేకపోయినా మరో 1000 మెగావాట్ల అడ్వాన్స్ కారిడార్లను బుక్ చేసిందని చెబుతున్నారు. అయితే.. ఛత్తీస్‌గఢ్ కు కరెంటు వచ్చే అవకాశం లేకపోవడంతో ఈ కారిడార్‌ను ప్రభుత్వం సగంలోనే రద్దు చేసింది.

## సీపీ కార్యాలయం ముందు బీఆర్ఎస్ ధర్నా

(మొదటి తరువాయి)

అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ సీపీ కార్యాలయం ముందు భారాస నేతలు ఆందోళనకు దిగారు. దీంతో మధ్యాహ్నం నుంచి సీపీ కార్యాలయం వద్ద ఉద్రిక్తత చోటు చేసుకుంది. ఒక దశలో పోలీసులతో కౌశిక్‌రెడ్డి వాగ్వాదానికి దిగారు. పీఏసీ ఛైర్మన్ అరెకపూడి గాంధీని విడుదల చేయడంపై భారాస నేతలు అభ్యంతరం తెలిపారు. అరెకపూడిపై హత్యాయత్నం కేసు నమోదు చేయాలని, బాధ్యులైన పోలీసు అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వేముల ప్రశాంత్‌రెడ్డి, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, సబితా ఇంద్రారెడ్డి, గంగుల కమలాకర్‌తో పాటు పలువురు నేతలను పోలీసులు అరెస్టు చేశారు. అధికార కాంగ్రెస్, విపక్ష బీఆర్ఎస్ మధ్య మాటల మంటలు రేగుతున్నాయి. ఈ క్రమంలో సైబరాబాద్ సీపీ కార్యాలయం వద్ద ఉద్రిక్తత చోటు చేసుకుంది. అరికెపూడి గాంధీ అనుచరులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ.. సీపీ కార్యాలయం ఎదుట బీఆర్ఎస్ నేతలు నిరసనలు తెలిపారు. న్యాయం చేసేవరకు సీపీ ఆఫీస్‌ను వదిలేది లేదని అక్కడే బైటాయించారు. చివరికి బీఆర్ఎస్ నేతలు హరీశ్‌రావు, వేముల ప్రశాంత్‌రెడ్డి, పల్లా రాజేశ్వర్‌రెడ్డితో పాటు పలువురిని పోలీసులు అ దుపులోకి తీసుకొని శంషాబాద్ పీఎస్‌కు తరలించారు.

## జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

(మొదటి తరువాయి)

చర్యలకు గాను ఢిల్లీ జర్నలిస్టుల బృందం ఈ సందర్భంగా సీఎం రేవంతరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. సీఎంతో జరిగిన ఆత్మీయ సమావేశంలో పాత్రికేయుల ఇండ్లు, హెల్త్ కార్డ్స్, అక్రిడేషన్ల గురించి చర్చించారు. ముఖ్యంగా మీడియా అకాడమీకి రూ. పదికోట్లు ప్రకటించినందుకు జర్నలిస్టుల ప్రతినిధి బృందం హర్షం వ్యక్తం చేసింది. జర్నలిస్టుల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని సీఎం పునరుద్ఘాటించారు. జర్నలిస్టుల సంక్షేమం, భద్రత కోసం తగిన చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. వ్యవస్థలో జర్నలిస్టులు కీలకమని, బాధ్యతాయుతమైన రిపోర్టింగ్‌కు తమ సహకారంఎప్పుడూ ఉంటుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

## 17న ప్రజాపాలన దినోత్సవం

(మొదటి తరువాయి)

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి సమీక్షించారు. ప్రజా పాలన దినోత్సవ నిర్వహణ ఏర్పాట్లపై డా. బీ.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో ఉన్నత స్థాయి అధికారుల సమావేశాన్ని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి నిర్వహించారు. ప్రజాపాలన దినోత్సవమైన 17వ తేదీన ఉదయం ముఖ్యమంత్రి అమరవీరుల స్తూపం వద్ద అమరులకు నివాళులు అర్పిస్తారని, అనంతరం పబ్లిక్ గార్డెన్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. అక్కడ పోలీసు గౌరవ వందనం స్వీకరించిన అనంతరం ముఖ్యమంత్రి ప్రసంగం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు విస్తృత ఏర్పాట్లను చేయాలని సంబంధిత అధికారులను సి.ఎస్. ఆదేశించారు. సభా స్థలంలో మౌలిక సదుపాయాల కల్పన, ఆహ్వానితుల వాహనాలకు సరైన పార్కింగ్ సదుపాయం, శానిటేషన్, పీఏ సిస్టం, భద్రతా తదితర ఏర్పాట్లను చేపట్టాలని అన్నారు.








# నమస్కారం ప్రియమైన మిత్రులారా

మన ప్రియతమ నాయకుడు డిసిసి అధ్యక్షులు మరియు పట్టణ మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ ఛైర్మన్ మరియు శ్రీ చల్లా నర్సింహారెడ్డిగారి పుట్టినరోజు సందర్భంగా సెప్టెంబర్ 14వ తేదీ ఉదయం 10:00 గంటలకు, పార్టీ కార్యాలయం, మందమలమ్మ ఎక్స్ రోడ్స్, జిల్లెల్‌గూడ, మీర్‌పేట్ కార్పొరేషన్‌లో జరుపుకుంటారు. మరియు ఈ కార్యక్రమంలో పాల్గొనండి. ఈ సందర్భంగా స్నేహితులందరినీ ఆహ్వానిస్తున్నాను.

**-వివిధ కాంగ్రెస్ పార్టీ నాయకులు ,విద్యార్థులు ఉపాధ్యాయులు, రైతులు , ఉద్యోగులు, అందరూ కలిసికట్టుగా వచ్చి మన ప్రియతమ నాయకుడైన డిసిసి అధ్యక్షులు పట్టణ మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ చైర్మన్ శ్రీ చల్లా నరసింహారెడ్డి గారి పుట్టినరోజు విజయవంతం చేయాలని తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి ఒక ప్రకటనలో వ్యక్తం చేశారు .**

## భాజపా సభ్యత్వ కార్యక్రమంలో ల పాల్గొన్న రాజీవ్ చంద్ర శేఖర్,



ప్రజా స్వేచ్ఛ ఎల్బీనగర్
రంగారెడ్డి కోర్టు సమీపంలో భాజపా సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న కేంద్ర మాజీ మంత్రి రాజీవ్ చంద్ర శేఖర్, ఎంపీలు ఈటల రాజేందర్, కొండా విశ్వేశ్వర్ రెడ్డి, బిజెపి భువనగిరి పార్లమెంటరీ లీగల్ సెల్ కన్వీనర్ జరుపల విజయ్ నాయక్.

## సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన జర్నలిస్టులు..??



ప్రజా స్వేచ్ఛ ఎల్బీనగర్
జర్నలిస్టుల సంక్షేమం కోసం చిత్తశుద్ధితో నిర్ణయాలు తీసుకుంటూ, త్వరితగతిన అమలు చేస్తోన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పాత్రికేయులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రిని ఢిల్లీ కేంద్రంగా పనిచేస్తోన్న తెలుగు జర్నలిస్టుల ప్రతినిధి బృందం కలిశారు. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, హెల్త్ కార్డులు, అక్రిడిటేషన్ వంటి కీలక సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి శ్రద్ధతో చొరవ తీసుకోవడం అభినందనీయమని మీడియా ప్రతినిధులు అన్నారు. దశాబ్దాలుగా ఎదుర్కొంటున్న సమస్యలను తీర్చడంతోపాటు తెలంగాణ మీడియా అకాడమీకి రూ.10 కోట్లు ప్రకటించడం జర్నలిస్టు సంక్షేమం పట్ల ప్రజా ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..నిజమైన జర్నలిస్టుల సంక్షేమాన్ని పరిరక్షిస్తామని పునరుద్ఘాటించారు. జర్నలిస్టుల సంక్షేమం, భద్రత కోసం తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. వ్యవస్థల పట్ల ప్రజల్లో విశ్వాసం పెంపొందించడానికి ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని, నిజమైన జర్నలిస్టులు వ్యవస్థలో భాగమేనని అన్నారు. సమాజం పట్ల బాధ్యతతో వ్యవహరిస్తూ, జర్నలిజం విలువలకు కట్టుబడి పనిచేసే వారికి తమ సహకారం ఎప్పుడూ ఉంటుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

**-జర్నలిస్టుల సంక్షేమం కోసం చిత్తశుద్ధితో నిర్ణయాలు తీసుకుంటూ, త్వరితగతిన అమలు చేస్తోన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పాత్రికేయులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రిని ఢిల్లీ కేంద్రంగా పనిచేస్తోన్న తెలుగు జర్నలిస్టుల ప్రతినిధి బృందం కలిశారు. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, హెల్త్ కార్డులు, అక్రిడిటేషన్ వంటి కీలక సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి శ్రద్ధతో చొరవ తీసుకోవలని తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు గరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి రంగారెడ్డి అధికార ప్రతినిధి కాంగ్రెస్ నాయకుడు ఒక ప్రకటనలో తెలియజేయడం జరిగింది**

## లీగల్ డిపార్ట్మెంట్ ఛైర్మన్ ఇరుకుల అశ్విన్

ప్రజా స్వేచ్ఛ ఎల్బీనగర్
రాజన్నసిరిసిల్ల జిల్లా లీగల్ డిపార్ట్మెంట్ ఛైర్మన్ ఇరుకుల అశ్విన్ అధ్యక్షతన జరిగిన నూతన కమిటీ సమావేశంలో సభ్యులు అందరు పాల్గొన్నారు. కమిటీ ప్రథమ సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరైన టిపిసిసి స్టేట్ లీగల్ డిపార్ట్మెంట్ కన్వీనర్ బుర్ర రవితేజ గౌడ్ గారు మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పొన్నం అశోక్ గౌడ్ గారు ఇచ్చిన






మార్గదర్శకాలను వివరించారు. రాహుల్ గాంధీ నాయకత్వాన్ని బలపరుస్తూ, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలతో, పొన్నం అశోక్ అన్నగారి సారథ్యంలో లీగల్ డిపార్ట్మెంట్ ను బలోపేతం చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. త్వరలో బార్ అసోసియేషన్ కమిటీలు వేయబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని వైస్ ఛైర్మన్ వెంకటరెడ్డి నిర్వహించగా,సీనియర్ న్యాయవాది ధర్మేందర్, భానుప్రకాష్, రాజేష్, మారుతి, సుహాసిని, జ్యోతి తదితర న్యాయవాదులు పాల్గొన్నారు

# డ్వాక్రా మహిళలకు ఎలక్ట్రానిక్ ఆటోల పంపిణీ

తెలంగాణలో రేవంత్ రెడ్డి సర్కార్ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతుంది. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నో సరికొత్త పథకాలను ప్రవేశపెడుతూ ప్రజల మన్ననలను పొందుతున్నారు. అందులో మరీ ముఖ్యంగా మహిళల కోసం ఎన్నో పథ కాలను ప్రవేశపెడుతున్నారు. ఇప్పుడు తాజాగా మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. డ్వాక్రా మహిళలకు సంబంధించి తాజాగా ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం పట్ల మహిళలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం కొలువుదీరిన రెండు రోజులకే 6 గ్యారెంటీల్లో రెండు గ్యారంటీలను అమలు చేసింది కాంగ్రెస్. మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని అమలు చేసిన తర్వాత ఒక్కొక్క గ్యారెంటీని ప్రారంభించుకుంటూ వస్తోంది. తాజాగా ప్రభుత్వం డ్వాక్రా పొదుపు సంఘాల మహిళ లకు ఎలక్ట్రిక్ ఆటోలు పంపి ణీ చేయాలనీ ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లుగా సమా చారం వస్తోంది. ఈ మేరకు నిన్న జనగామ జిల్లా పాలకుర్తిలో ఓ మహిళలకు ఎలక్ట్రిక్ ఆటోను పంపిణీ చేశారు. దీంతో ఆ మహిళ సంతోషం వ్యక్తం చేసింది. డ్వాక్రా గ్రూపులో ఉన్న మహిళలకు లేదా ఆమె కుటుంబంలో లైసెన్స్ ఉన్న



వ్యక్తికి ఈ ఎలక్ట్రిక్ ఆటోను ఇవ్వను న్నారు. అయితే ప్రభుత్వం స్త్రీ నిధి లోన్ నుంచి ఈ ఎలక్ట్రిక్ వెహికల్ ను కొను గోలు చేసి ఇవ్వన్నారు. అయితే మహిళలు ఇలా తీసుకున్న ఈ రుణాన్ని వడ్డీతో సహా చెల్లించాల్సి ఉంటుంది. ఈ ఆటోలకు ఛార్జింగ్ పాయింట్ల కోసం ప్రభుత్వ అధికారులు అధ్యయనం చేసి ప్రభుత్వానికి నివేదిక అందించనున్నారు.

**-తెలంగాణలో రేవంత్ రెడ్డి సర్కార్ ప్రజా సంక్షేమమే ఉద్వేగంగా ముందుకు సాగుతుంది రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాతే ఎన్నో సరికొత్త పథకాలు ప్రవేశ పెడుతూ ప్రజల హృదయాలను పొందుతున్నారు... అలాంటి ముఖ్యమంత్రి మన తెలంగాణకి ఉండడం మన అదృష్టమని అలాంటి మంచి పథకాలు మరెన్నో తేవాలని**




తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి, కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

**తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు గరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి రంగారెడ్డి అధికార ప్రతినిధి కాంగ్రెస్ నాయకుడు ఒక ప్రకటనలో తెలియజేయడం జరిగింది**

# సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి కన్నుమూత..!!

ప్రజా స్వేచ్ఛ ఎల్బీనగర్
ప్రముఖ రాజకీయవేత్త, భారత కమ్యూనిస్టు పార్టీ(మార్క్సిస్టు) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి(72) కన్నుమూశారు. శ్వాసకోస,ఇతర ఆరోగ్య సమస్యలతో ఢిల్లీలోని ఆలిండియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్) లో ఆయన చికిత్స పొందుతూ గురువారం సాయంత్రం 3.30 గంటల సమయంలో తుది శ్వాస విడిచారు.ఊపిరితిత్తులకు సంబంధించిన ఇన్ఫెక్షన్‌తో ఏచూరి ఆగస్టు 19న ఎయిమ్స్‌లో చేరారు. ఏచూరి సర్వేశ్వర సోమయాజులు, కల్పకం దంపతులకు 1952 ఆగస్టు 12న చెన్నై లో జన్మించిన సీతారాం ఏచూరి 1974లో ఎస్ఎఫ్ఐ చేరారు.1975లో సిపిఎం ప్రాథమిక సభ్యత్వంను తీసుకున్నారు. 1985లో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యునిగా ఎన్నికైయ్యారు ఆయన కమ్యూనిస్టు ఉద్యమంలో చెరగని ముద్ర వేసుకున్నారు. విద్యార్థి ఉద్యమం నుంచి నాయకత్వ స్థానంలోకి వచ్చిన ఆయన అంచెలంచెలుగా ఎదిగి జాతీయస్థాయి నాయకుడిగా ఎదిగారు. 2005 నుంచి 2017 వరకు రాజ్యసభ ఎంపీగా పనిచేశారు.1985లో పన్నెండవ పార్టీ కాంగ్రెస్ కేంద్ర కమిటీ సభ్యుడిగా ఎన్నికయ్యారు. పి సుందరయ్య,ఇఎంఎస్,బిటిఆర్, హరికిషన్ సింగ్ సూర్జిత్,బసవ పున్నయ్య మరియు జ్యోతిబసు వంటి సీనియర్ నాయకులతో కలిసి పనిచేశారు.1992లో జరిగిన 14వ పార్టీ కాంగ్రెస్ సెషన్‌తో పొలిట్‌బ్యూరోకు చేరుకున్నారు. మతతత్వం మరియు నయా ఉదారవాద విధానాలకు వ్యతిరేకంగా ఏచూరి క్రమం తప్పకుండా పార్లమెంటులో జోక్యం చేసుకున్నారు.రవాణా,పర్యాటక, సాంస్కృతిక శాఖల స్టాండింగ్ కమిటీ చైర్మన్‌గా ముఖ్యమైన నివేదికల తయారీకి ఆయన నాయకత్వం వహించారు. 1996లో యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వం,2004లో మొదటి




యూపీఏ ప్రభుత్వం ఏర్పాటులో ఏచూరి కీలకపాత్ర పోషించారు.సీతారాం విద్యాభ్యాసం హైదరాబాద్ లో సాగింది. ఆ తర్వాత ఢిల్లీలోని సెయింట్ స్టీఫెన్స్ కాలేజీలో ఆర్థికశాస్త్రంలో బీఏ,జవహర్ లాల్ వర్సిటీలో ఎంఏ పూర్తి చేశారు. ఆర్థిక శాస్త్రంలో పరిశోధనలు ప్రారంభించిన ఆయన ఎమర్జెన్సీ సమయంలో జైలుకెళ్లడంతో వాటిని కొనసాగించలేకపోయారు. భారతీయ రాజకీయ,సామాజిక పరిస్థితులను ప్రజా ఉద్యమాలకు తాత్విక స్పష్టతతో తీర్చిదిద్దే రాజకీయ,సంస్థాగత బాధ్యతను నిర్వర్తించిన నాయకుడు ఏచూరి. ఆయన భార్య ప్రముఖ పాత్రికేయురాలు,రచయిత్రి సీమా చిస్తీ. బ్రిటన్‌లో యూనివర్సిటీ టీచర్‌గా పనిచేస్తున్న అఖిలా ఏచూరి,జర్నలిస్టు ఆశిష్ ఏచూరిల పిల్లలు.ఇంగ్లీషు, హిందీ,తెలుగు, తమిళం మరియు బెంగాలీ భాషల్లో ప్రావీణ్యం ఉన్న ఏచూరి లెఫ్ట్ హ్యాండ్ డ్రైవ్,వాట్ ఈజ్ హిందూ రాష్ట్ర,సోషలిజం ఇన్ ట్వంటీ-ఫస్ట్



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి, కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

సెంచరీ,కమ్యూనలిజం వర్సెస్ సెక్యులరిజం మరియు ఘృనా కీ రాజనీతి (హిందీ) వంటి పుస్తకాలను రచించారు.

**-ప్రముఖ రాజకీయవేత భారత కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి సీతారాం ఈ చివరి 72 కన్నుమూశారు శేషకోస ఇతర ఆరోగ్య సమస్యలతో ఢిల్లీలోని ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ ఇన్ సెన్స్ లో ఆయన చికిత్స పొందుతూ గురువారం సాయంత్రం మూడు గంటల 30 నిమిషాలకు చనిపోవడం జరిగింది ఇంతటి గొప్ప వ్యక్తి రాజకీయవేత చనిపోవడం మన దేశానికి తీరని లోటు అని తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి ఒక ప్రకటనలో వ్యక్తం చేశారు**

# సీతారాం ఏచూరి గారి మరణం సిపిఎం ఉద్యమానికి తీరని లోటు..

**-జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి....**

సెప్టెంబర్ 12 చేర్యాలప్రజా స్వేచ్ఛ
గత నెల 19 నుండి చికిత్స పొందుతూ అనారోగ్యంతో మరణించిన భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సిపిఐఎం ఆల్ ఇండియా కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి గారి మరణం సిపిఐఎం భారత ప్రజాతంత్ర ఉద్యమానికి తీరనిలోటని సిపిఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శి అందాల మల్లారెడ్డి దిగ్భ్రాంతిని వ్యక్తం చేయడం జరిగింది. గురువారం చేర్యాల పాత బస్టాండ్ ఆవరణలో కామ్రేడ్ సీతారాం ఏచూరి గారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆముదాల మల్లారెడ్డి మాట్లాడుతూ
కామ్రేడ్ సీతారాం ఏచూరి గారికి విప్లవ జోహార్లు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆముదాల మల్లారెడ్డి మాట్లాడుతూ కామ్రేడ్ సీతారాం ఏచూరి గారి ఆకస్మిక మరణం సిపిఎం పార్టీ ప్రజాతంత్ర ఉద్యమానికి తీరని లోటుఅని భారత ప్రజానీకానికి శ్రామిక వర్గానికి కామ్రేడ్ సీతారాం ఏచూరి గారు అందించిన సేవలు చిరస్మరణీయమని విద్యార్థి దశ నుండి ఈరోజు వరకు విరామం ఎరగక విప్లవ సాధన



కోసం అనేక ఉద్యమాల రూపకల్పన చేస్తూ ప్రత్యక్ష పోరాటాల్లో భాగస్వాములై సమ సమాజ స్థాపన కోసం సాగిన ఏచూరి గారి ప్రస్థానం చిరస్మరణీయమని అన్నారు.ఇతని ఆశయ సాధన కోసం సిపిఎం కార్యకర్తలు అందరూ అలుపెరుగని పోరాటాలు ఉద్యమాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ చేర్యాల మండల కార్యదర్శి కొంగరి వెంకట మావో, చేర్యాల పట్టణ కార్యదర్శి రాళ్ల బండి నాగరాజు, మద్దూరు మండల కార్యదర్శి ఆలేటి యాదగిరి, జిల్లా కమిటీ సభ్యులు బండకింది అరుణ్ కుమార్, సిపిఎం నాయకులు పోలోజు శ్రీహరి ముస్త్యాల ప్రభాకర్, బోయినీ మల్లేశం, రాళ్ల బండి భాస్కర్, ఎర్రబోసు అశోక్, ఇప్పాకాల శోభ, మెరు గోజు సత్యనారాయణ, రామచంద్రం, బొంగోని భాస్కర్, బండ కింది బాల నారాయణ, రాళ్ల బండి చందు, తాటికొండ రవీంద్ర చారి,గొర్రె శ్రీనివాస్, పండుగ యాదగిరి, రంజిత్ రెడ్డి, రాకేష్ రెడ్డి, కొంగరి శ్రీధర్, నూర్ బి తదితరులు పాల్గొన్నారు.

# సంగయ్యపేట చెరువు కాలుష్యంపై....!!





-గ్రామంలో డంపు యార్డ్ ఉన్నప్పటికీ అధికారులు నిర్లక్ష్యం
-మత్స్యకారుల ఆందోళన






**మెదక్ జిల్లాప్రజా స్వేచ్ఛ**
మెదక్ జిల్లాలోనికొల్చారం మండలంలోని సంగాయిపేట గ్రామంలో చెరువులు కలుషితం అవుతున్నాయని మత్స సహకార సంఘం సభ్యులు ఆరోపిస్తున్నారు.గ్రామ పంచాయతీ సిబ్బంది ప్రతిరోజు చెత్తను డంపు యార్డ్ కు తరలించకుండా చెరువు పరిసరాల్లో వేయడం వల్ల నీరు కలుషితమై చేప 'పిల్లలు మృతి చెందుతున్నాయని వారు తెలిపారు.చెరువు పక్కన చెత్త వేయడం వల్ల చేపల జీవన పరిస్థితులు దెబ్బతింటున్నాయని మత్సకారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.గ్రామంలో డంపు యార్డ్ ఉన్నప్పటికీ అధికారులు నిర్లక్ష్యం వహించడం వల్ల సమస్య మరింత తీవ్రమైందని ఆరోపిస్తున్నారు.చెరువు నీటి కాలుష్యంతో గ్రామస్తుల ఆరోగ్యంపై కూడా ప్రభావం పడుతోందని వారు ఆందోళన వ్యక్తం చేశారు.అధికారులను వెంటనే ఈ సమస్యపై స్పందించి, చెత్తను చెరువు వద్ద కాకుండా డంపు యార్డ్ కు తరలించేందుకు చర్యలు తీసుకోవాలని మత్సకారులు విజ్ఞప్తి చేశారు. స్థానిక మత్స్యకార సంఘం ప్రతినిధులు చెరువుల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. కాలుష్యాన్ని నివారించేందుకు అధికారులు పటిష్ట చర్యలు తీసుకుని గ్రామ ప్రజలకు మంచినీటి సరఫరా మెరుగుపర్చాలని వారు కోరుతున్నారు.

## హిందూ సేన యూత్ అసోసియేషన్ వారి గణనాధుని దర్శించుకున్న

-బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్...



**కూకట్ పల్లి ప్రజా స్వేచ్ఛ**
బాలాజీ నగర్ 115 డివిజన్ ముస్కిపెట్ కాలనీ లో హిందూ సేన యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 30 సంవత్సరాల యానివర్సరీ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా హిందూ సేన యూత్ అసోసియేషన్ కమిటీ అన్నదాన కార్యక్రమం ఆహ్వానం మేరకు విగ్నేశ్వరుని దర్శించుకున్న బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్, ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, రవికాంత్, ప్రదిప్, సాయి, వాసు, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి నూతన సభ్యత్వం నమోదు



**మోత్కూరుప్రజా స్వేచ్ఛ :**
బిజెపి మోత్కూరు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నూతన సభ్యత్వ నమోదు జిల్లా సహ ప్రముఖ కూరాకుల వెంకన్న బిజెపిజిల్లా కోశాధికారి గుజ్జ సోమ నరసయ్య ప్రారంభించి మాట్లాడారు, ప్రతి బూత్ లో 200 సభ్యతాలు తక్కువ కాకుండా ఇంటింటికి తిరిగి సభ్యత్వాలను ఆన్లైన్లో నమోదు చేయించాలని బూత్ అధ్యక్షులను సభ్యత్వ నమోదు ఇంచార్లను కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పోచం సోమయ్య, జిల్లా నాయకులు గౌరు శ్రీనివాస్ గుప్త పట్టణ నాయకులు చేకూరి మల్లేశం, కందుకూరి ప్రకాష్, ముత్తినేని తిరుమలేష్, జినుకల దశరథ, ఎడ్ల రామ్, నెల్లికొండ మత్స్యగిరి, బీసు మధు, తీగల శ్రీధర్ గౌడ్, పురుగుల కృష్ణ, గొడుగు చంద్రమౌళి, నల్ల మాసిరెడ్డి, టంగుటూరి వెంకన్న, సందీప్, తదితరులు పాల్గొన్నారు.

## రాంపూర్ లో పూడ్చిన శవానికి రీ పోస్టుమార్టం.

-భర్త మృతిపై అనుమానం ఉందని భార్య చేసిన ఫిర్యాదుతో రీ పోస్టుమార్టం.



**మెదక్ జిల్లా ప్రజా స్వేచ్ఛ**
మెదక్ జిల్లాలోని కొల్చారం మండలం రాంపూర్ గ్రామంలో ఆగస్టు 26వ తేదీన మృతి చెందిన సామల సుభాష్ (50) మృతదేహానికి సుభాష్ భార్య ఇచ్చిన ఫిర్యాదుతో గురువారం రీ పోస్ట్ మార్టం నిర్వహించారు. సుభాష్ ప్రభుత్వ ఉద్యోగి ఆగస్టు 26వ తేదీన మృతి చెందాడు. కుటుంబ సభ్యులు అంత్యక్రియలు నిర్వహించారు. తన భర్త సుభాష్ మృతి పై అనుమానాలు ఉన్నాయని అతని భార్య శోభన కొల్చారం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడంతో గురువారం కోర్టు అనుమతితో మెదక్ రూరల్ రాజశేఖర్ రెడ్డి కొల్చారం ఎస్ఐ మహమ్మద్ గౌస్ తహసిల్దార్ గఫార్మియా సంఘటనా స్థలానికి చేరుకొని తాసిల్దార్ పంచనమా నిర్వహించగా ఫారెన్సిక్ వైద్య బృందం సుభాష్ మృతదేహానికి రీ పోస్టుమార్టం నిర్వహించారు.

## ఆపదలో ఉన్నవారికి శ్రీరామరక్ష ఎల్ఓసి



**కుత్బుల్లాపూర్ ప్రజా స్వేచ్ఛ**
చింతల్ 128 డివిజన్ వల్లభాయ్ పటేల్ నగర్ కు చెందిన బాలుడు టి.చందు తండ్రి నరసింహ అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని స్థానిక బిఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ దృష్టికి తీసుకురాగా సానుకూలంగా స్పందించిన వెంటనే స్పందించిన ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రెండు లక్షల రూపాయలను మంజూరు చేయించగా కార్పొరేటర్ రషీదా మహ్మద్ రఫీ బాధితులకు రెండు లక్షల రూపాయల ఎల్వోసి చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో వల్లభాయ్ పటేల్ నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు శేఖర్ రావ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కేపీ.వెంకటేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## గణపతి నవరాత్రుల్లో పాల్గొన్న స్థానిక కార్పొరేటర్ సన్మానిస్తున్న నిర్వాహకులు



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 12,ప్రభ:**
గణపతి నవరాత్రులను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని స్థానిక కార్పొరేటర్ ప్రణయ ధనరాజ్ యాదవ్ కోరారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 7వ డివిజన్ పరిధిలో నిజాంపేట్ శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ తల్లి దేవస్థానం, నిజాంపేట్ టెంపుల్ బస్ స్టాప్ వద్ద అచటెస్ యూత్ అసోసియేషన్ వారు ఏర్పాటు చేసిన వినాయక మండపంలో నిర్వహించిన పూజ కార్యక్రమాల్లో కార్పొరేటర్ ప్రణయ ధనరాజ్ యాదవ్ ప్రత్యేక పూజలతో పాటుగా అన్నప్రసాద వితరణ చేపడుతున్నారు. ఈ కార్యక్రమంలో 7వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంజునాథ్,అచటెస్ యూత్ అసోసియేషన్ సభ్యులు,శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ తల్లి కమిటీ సభ్యులు, స్థానిక ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలను పక్కాగా నిర్వహించాలి

-జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ జిలాప్రజా స్వేచ్ఛ**
ఈ నెల 17 వ తేదీన తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ సందర్భంగా.. అందుకు ఏర్పాట్లను పక్కాగా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ నెల 17న జరగబోయే తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకల ఏర్పాట్లపైజిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఈ నెల 17వ తేదీన మన జిల్లా లో జరిగే తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా కే .కేశవరావు, (అడ్వైజర్ టు గవర్నమెంట్) రానున్నట్లు తెలిపారు.ఆ రోజున అన్ని పాఠశాలల్లో, కార్యాలయాల్లో ఉదయం 9:30 గంటల వరకు జాతీయ జెండాను ఎగురవేయాలన్నారు.అలాగే సమీకృత కలెక్టర్ కార్యాలయంలో ఉదయం పది గంటలకు ముఖ్య అతిధి చేతుల మీదుగా జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం , ముఖ్యఅతిథి సందేశం, పోలీసుల గౌరవ వందనం స్వీకరణ, తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారుల ప్రదర్శనలు కార్యక్రమాలు ఉంటాయని అందుకు గాను మినట్ టూ మినట్ ప్రోగ్రామ్ షెడ్యూల్ తయారు చేసుకొని తగిన ఏర్పాట్లు చేయాలని వివిధ శాఖల అధికారులకు కలెక్టర్ సూచించారు.

## మండల స్థాయి ఆటల పోటీలు ముగిసాయి..!!

-శ్రీధర్ రెడ్డి




**మెదక్ జిల్లా ప్రజా స్వేచ్ఛ**
మెదక్ జిల్లాలోని కొల్చారం మండల కేంద్రంలో మండల స్థాయి ఆటల పోటీలు నేటితో ముగిసాయి. మండల పరిధిలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు రెండు రోజులపాటు మండల స్థాయి పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేశారు. విద్యార్థిని విద్యార్థులు పెద్ద ఎత్తున ఈ ఆటల పోటీలలో ఉత్సాహంగా పాల్గొన్నారు శ్రీధర్ రెడ్డి తెలిపారు. జిల్లాస్థాయి పోటీలలో వీరు పాల్గొంటారని అన్నారు.

## కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ సమక్షంలో అరుణ్ కుమార్ జన్మదిన వేడుకలు



కూకట్ పల్లి ప్రజా స్వేచ్ఛ

ఫతేనగర్ డివిజన్ కి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అరుణ్ కుమార్ పుట్టినరోజును కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ సమక్షంలో బాలానగర్ పార్టీ కార్యాలయంలో జరుపుకున్నారు. ఈ సందర్భంగా బండి రమేష్ శాలువాతో సత్కరించి, కేక్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, పుష్ప రెడ్డి, లక్ష్మయ్య కుక్కల రమేష్, వరహాల స్వామి , అస్లాం ,నజీర్, నరేందర్, గోవింద్, రమణ, మరియు ఇతర నాయకులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

## వినాయకునికి ప్రత్యేక పూజలు



కుత్బుల్లాపూర్ ప్రజా స్వేచ్ఛ

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి లోని హనుమాన్ ఆలయం వద్ద నిర్వహించిన వినాయక ఉత్సవాలకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ఎన్ఎంసి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి ముఖ్య అతిథులుగా వినాయకుని ప్రత్యేక పూజలో పాల్గొని ప్రజలందరూ ఆయువు ఆరోగ్యాలతో సుఖసంతోషాలతో, స్వామివారి ఆశీస్సులు ఎల్లప్పుడూ వారిపై ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సుధాకర్, ప్రదీప్ రెడ్డి, జయపాల్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సత్యనారాయణ, సత్తిరెడ్డి, వెంకటేష్ ,ఎన్.ఎస్.యూ.ఐ నాయకులు నవీన్, రాంచందర్ నాయక్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ మెడికల్ కాలేజ్ కుత్బుల్లాపూర్ లొనే నిర్వహించాలి

**–సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్.**



కుత్బుల్లాపూర్ ప్రజా స్వేచ్ఛ

సీపీఐ చేసిన అనేక పోరాటాల వల్ల మెడికల్ కాలేజ్ ను కుత్బుల్లాపూర్ లో ఏర్పాటు చేస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం జరిగింది, కానీ ఇక్కడ మెడికల్ కాలేజ్ నిర్వహణ కోసం భవనం లేదని నేడు ఇతర ప్రాంతాలో మన పేరుతో నిర్వహించడం దురదృష్టకరమని కావున వెంటనే స్థానిక శాసనసభ్యుడు వివేకానంద మెడికల్ కాలేజ్ మన ప్రాంతంలో నే ఉండేలా చర్యలు చెప్పటలని డిమాండ్ చేశారు. సీపీఐ ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ లొనే మెడికల్ కాలేజ్ సాధన కొరకు అన్ని రాజకీయ పక్షాలతో సమావేశమ్ నిర్వహించి పోరాటం కొనసాగిస్తామని అన్నారు. అధికారంలో ఉన్న నాయకులకు దూరదృష్టి లేకపోవడం వల్ల గతంలో జగతగిరిగుట్ట కు మంజూరు అయ్యిన ఎస్సీ,ఎస్టీ గురుకుల విద్యాలయం తరలిపోవడం, మళ్ళీ ఇప్పుడు మెడికల్ కాలేజ్ పోవడం జరిగిందని ఇప్పటికైనా అధికారంలో ఉన్న పార్టీల నాయకులు ప్రజల సంక్షేమం కోసం పనిచేయ్యాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ కార్యవర్గ సభ్యుడు హరనాథ్,ప్రజానాట్యమండలి జిల్లా, మండల అధ్యక్షుడు ప్రవీణ్,బాబు,కార్యదర్శి భాస్కర్,మండల కోశాధికారి సదానంద్, కార్యదర్శి సహదేవరెడ్డి, సీపీఐ నాయకులు డప్పు రామస్వామి,సామెల్,ఇమామ్, ప్రభాకర్,నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో పూజలు

కుత్బుల్లాపూర్ ప్రజా స్వేచ్ఛ

సుభాష్ నగర్ డివిజన్ ఎస్సార్ నాయక్ నగర్ లో టీం శ్రీ హనుమాన్ యువసేన వారు ఏర్పాటు చేసిన గణనాధుని విగ్రహం వద్ద పూజలు నిర్వహించి ఆ గణనాథా ఆశీస్సులు తీసుకోవడం జరిగింది. అలాగే జరిగిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ కౌన్సిలర్ బొబ్బ రంగారావు, బిజెపి నాయకులు ఎమ్మెస్ వాసు, టిడిపి నాయకులు వీరబాబు, బి ఆర్ ఎస్ నాయకులు మాజీ ఏరియా కమిటీ సభ్యులు గుబ్బల లక్ష్మీనారాయణ,పి వి భాస్కర్ రెడ్డి, మరియు బొబ్బ ప్రసాద్, కాలనీ వైస్ ప్రెసిడెంట్ హరిబాబు యాదవ్, రాజా రెడ్డి, కే ప్రభాకర్, బొలిశెట్టి దుర్గారావు, గుబ్బలదుర్గా ప్రసాద్, చిట్టి నాయుడు, రాజేష్, బుల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్నేషనల్ పోటీలలో బంగారు పధకం సాధించిన వంశీని, జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ సభ్యులను అభినందించిన ఎంపీ పోరిక బలరాం నాయక్....

భద్రాచలం : ప్రజా స్వేచ్ఛ



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్. భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కు చెందిన మోడెం వంశీ అనే పవర్ లిఫ్టింగ్ క్రీడాకారుడు యూరప్ ఖండంలోని మాల్టా దేశంలో ఆగస్టు 28 నుండి సెప్టెంబర్ 3 వరకు జరిగిన ఇంటర్నేషనల్ పవర్ లిఫ్టింగ్ పోటీలలో ఇండియాకు బంగారు పతకం సాధించడం జరిగింది. వచ్చే నెల నాలుగవ తేదీ నుండి 13వ తేదీ వరకు సౌత్ ఆఫ్రికా సన్ సిటీలో జరిగే కామన్వెల్త్ పవర్ లిఫ్టింగ్ పోటీలకు మోడెం వంశీ ఎంపిక అవ్వడం జరిగింది. ఇంటర్నేషనల్ పవర్ లిఫ్టింగ్ పోటీలలో గెలుపొందిన మోడెం వంశీని, జిమ్ కోచ్ జివి రామిరెడ్డిని, జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ సభ్యులను, మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్ అభినందించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి తొందరలోనే మోడెం వంశీ ని కల్పించి, అతనిని ఆర్థికంగా ఆదుకునే విధంగా తన వంతు సహకారం అందిస్తానని మాట ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షులు భోగాల శ్రీనివాస్ రెడ్డి, జనరల్ సెక్రటరీ జివి రామిరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్, కోశాధికారి మహంతి వెంకటకృష్ణాజి ( సీనియర్ నేషనల్ పవర్ విక్టర్) ఇంటర్నేషనల్ పవర్ లిఫ్టర్ మోడెం వంశీ తదితరులు పాల్గొన్నారు.

## పార్టీలకు అతీతంగా ములుగు జిల్లాను అభివృద్ధి చేసుకుందాం





**–కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం**

**–మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణం మంజూరు.**

**–మహిళా సంఘాలకు ప్రభుత్వం ప్రోత్సాహకాలు అందిస్తూ అండగా నిలబడుతుంది.**

**–మహిళలకు 17 రకాల వ్యాపారాలకు ప్రోత్సాహకాలు అందించడానికి సిద్ధంగా ఉన్న ప్రభుత్వం.**

**–గ్రామపంచాయతీ పరిధిలోని ప్రతి తండాకు రోడ్డు కనెక్టివిటీ రహదారుల నిర్మాణం పనులు త్వరలో పూర్తి.**

**–డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో ముందుకు సాగుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.**

**–మంత్రి డాక్టర్ ధనసరి సీతక్క.**



ప్రజా స్వేచ్ఛ ములుగు:

రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా మార్చడానికి, మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందించడంతో పాటు మహిళలు 17 రకాల వ్యాపారాలు చేసుకోవడానికి ప్రభుత్వం రుణాలను మంజూరు చేస్తున్నదని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి,గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క అన్నారు. గురువారం మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్, జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్ లతో కలిసి ములుగు మండలం మల్లంపల్లి గ్రామంలోని ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా ఎస్ హెచ్ జి మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శ్రీ మహాలక్ష్మి మిల్క్ పార్లర్ , కోమలి డిజిటల్ స్టూడియో, బుక్ స్టాల్,జిరాక్స్, ఇంటర్నెట్ సెట్ సెంటర్, సునిత ఎంబ్రాయిడరీ వర్క్స్, సారీ సెంటర్ , శ్రీ వెంకటేశ్వర కిరాణం జనరల్ స్టోర్ లను ప్రారంభించడంతో పాటు రాంసింగ్ తండా లో ఒక కోటి 10 లక్షల,శివ తండా లో ఒక కోటి 20 లక్షలతొ నిర్మించిన బిటి రోడ్లు, జాకారం గ్రామంలో 28.25 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన డైరీ ఫామ్ ను మంత్రి ప్రారంభించారు. అనంతరం జాకరం గ్రామం లో 28.25 లక్షల రూపాయల నిధులతో నిర్మించిన పాల శీతలీకరణ కేంద్రం భవనాన్ని,ములుగు కేంద్రంలో 6 కొట్ల అంచనతో ములుగు- బుద్దారం రహదారిలో కి.మీ. 0/0 నుండి 1/0 (ములుగు పట్టణములో) వరకు 4 వరుసల రహదారి నిర్మాణ పనులనుములుగు మండలం పులిగుండం గ్రామం లో పులిగుండం నుండి చింతకుంట వరకు 70 లక్షలతో నిర్మించిన బిటి రోడ్డునుజంగాలపల్లి – అంకన్న గూడెం రహదారి వెడల్పు చేయుట పనులనుప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో మంత్రి సీతక్క మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఇందిరా మహిళా శక్తి క్యాంట్లను మహిళా సంఘాల వారు ఏర్పాటు చేయడం కోసం రుణాలు మంజూరు చేసి ప్రారంభించడం జరిగిందని, జిల్లాలో 20 ఎకరాల స్థలంలో సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేసి మహిళలు ఒక అప్పగించడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వం వడ్డీ లేని రుణాలను తీసుకుంటున్న మహిళలు సకాలంలో అప్పు చెల్లించాలని, తిరిగి పెద్ద మొత్తంలో అప్పు కోరిన మంజూరు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. పలు రకాల వ్యాపారాలు చేసుకోవడానికి మహిళలకు డి ఆర్ డి ఏ అధికారులు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి సూచనలు సలహాలు ఇవ్వాలని, మహిళలు బాగుంటేనే గ్రామాలు సమాజం బాగుంటుందని అభిప్రాయపడ్డారు. రాజకీయాలకు అతీతంగా ములుగు జిల్లాలను అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి అన్ని పార్టీల నాయకులు ముందుకు రావాలని, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుకు సాగుతున్నారని అన్నారు. ములుగు జిల్లాలో చాలా వేగంగా అభివృద్ధి చెందుతుందని సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ , మెడికల్ కాలేజీ కూడా తరగతులు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్క మహిళ వచ్చిన అవకాశాన్ని ఉపయోగించుకోవాలని మన ప్రాంతంలో ఎలాంటి బిజినెస్ పెడితే అందరికీ ఉపయోగపడుతుందో అలాంటి వాటిని ఎంచుకోవాలని సూచించారు. అభవిష్యత్తులో మల్లంపల్లి ప్రాంతం ఎంతగానో అభివృద్ధి చెందుతుందని రేపు రాబోయే కాలంలో యూనివర్సిటీ కూడా వస్తుందిని , డాక్టర్లు మెడికల్ స్టూడెంట్స్ అందరు కూడా 10 కిలోమీటర్ల పరిధిలోనే ఉండడం జరుగుతుంది కాబట్టి వారికి కావలసిన అవసరాలు మన ప్రాంతంలోనే సౌకర్యవంతంగా లభ్యమవుతాయని పేర్కొన్నారు. జరగబోయే అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని మహిళలు వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. రాష్ట్రంలో పేదరిక నిర్మూలననే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు పోతున్నదని, ప్రభుత్వ కల్పిస్తున్న అవకాశాలను మహిళలు సద్వినియోగం చేసుకొని ముందుకు సాగాలని కోరారు. ములుగు జిల్లాలో ప్రతి గ్రామానికి బీటీ రోడ్డు వేయాలని ఉద్దేశంతో కోట్లాది రూపాయల నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించడం జరుగుతుందని, రానున్న రోజులలో ములుగు జిల్లా కేంద్రంలో మంగపేట మండల కేంద్రంలో నూతన బస్టాండ్ ఏర్పాటుకు శంకుస్థాపన చేస్తామని స్పష్టం చేశారు. నూతనంగా చేపట్టిన పనులను నాణ్యత పూర్తి చేయాలని, నాసిరకంగా పనులు చేస్తే సంబంధిత కాంట్రాక్టర్, అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లా కేంద్రంలో ఇప్పటికే గిరిజన యూనివర్సిటీ తరగతుల ప్రారంభం, మెడికల్ కళాశాల తరగతుల ప్రారంభం జరిగిందని, రానున్న రోజుల్లో నర్సింగ్ కళాశాల సైతం ఏర్పాటు కాబోతుందని అన్నారు. యునెస్కో గుర్తింపు పొందిన రామప్పను 100 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేయడానికి కేంద్ర ప్రభుత్వానికి విన్నవించడం జరిగిందని, రామప్ప సరస్సు మధ్యలో ఐలాండ్ ఏర్పాటు చేసి పర్యాటకులు ఆకట్టుకునే విధంగా పనులు పూర్తి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇంచార్జ్ సంపత్ రావు, ఆర్డీఓ సత్య పాల్ రెడ్డి, ట్రైబల్ వెల్ఫేర్, ఆర్ అండ్ బి, పంచాయితి రాజ్ ఈఈలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బిజినెస్

# మార్కెట్‌లోకి స్విఫ్ట్ సీఎన్‌జీ లాంచ్..

## ధరెంతో తెలిస్తే షాక్ అవ్వాల్సిందే..!

## ఒక్కరోజే రూ.2,000 పెరిగిన వెండి ధర



వెండి ధరలు గురువారం భారీ ఎత్తున పెరిగాయి. దేశ రాజధాని ఢిల్లీలో ఈ ఒక్కరోజే కిలో రూ.2,000 ఎగబాకి రూ.87,000 పలికింది. ఈ మేరకు అఖిల భారత సరఫా అసోసియేషన్ వెల్లడించింది. హైదరాబాద్‌లోనూ ధరలు ఇదే స్థాయిలో కదలాడుతున్నాయి. మరోవైపు బంగారం ధర తగ్గింది.24 క్యారెట్ తులం రూ.250 దిగి రూ.74,350గా ఉన్నది. 22 క్యారెట్ రూ.74,000గా నమోదైంది. హైదరాబాద్‌లో 24 క్యారెట్ రూ.73,150గా ఉంటే, 22 క్యారెట్ 10 గ్రాములు రూ.67,050గా ఉన్నది. బుధవారంతో చూస్తే రూ.100 మేర ధరలు తగ్గాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో ఔన్సు గోల్డ్ 2,547.70 డాలర్లు, సిల్వర్ 29.16 డాలర్ల వద్ద ట్రేడ్ అవుతున్నాయి.

## ప్లాస్టో ప్లాంట్‌లో రెన్యువబుల్ ఎనర్జీనే




ప్లాస్టిక్ నీటి ట్యాంకులు, పైపులు, ఫిట్టింగ్స్ తయారీలో ప్రముఖ సంస్థగా ఉన్న ఆర్‌సీ ప్లాస్టో ట్యాంక్స్ అండ్ పైప్స్ ప్రైవేట్ లిమిటెడ్.. తమ తయారీ కేంద్రాన్ని పూర్తిగా రెన్యువబుల్ ఎనర్జీతోనే నడిపిస్తున్నది. మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో 52 ఎకరాల్లో ఉత్పాదక కేంద్రం ఉన్నది. దీని నెలవారీ ఉత్పత్తి సామర్థ్యం 20 కోట్ల లీటర్ల వాటర్ ట్యాంకులు. కాగా, నాగ్‌పూర్ ప్లాంట్ 100 శాతం రెన్యువబుల్ ఎనర్జీ ఆధారిత మాన్యుఫ్యాక్చరింగ్ ప్లాంట్‌గా మారడానికి సమీపంలోగల నందూర్బార్‌లోని రెండు విండ్‌మిల్స్‌లో తయారైన గ్రీన్ ఎనర్జీనే దోహదం చేసినట్టు సంస్థ తెలిపింది.


భారతీయ ఆటో మొబైల్ మార్కెట్‌లో ఇటీవల కాలంలో సీఎన్‌జీ వాహనాల హవా నడుస్తుంది. ముఖ్యంగా కార్ల కంపెనీలు తమ కారు మోడల్స్‌ను సీఎన్‌జీ వేరియంట్స్‌లో రిలీజ్ చేస్తున్నాయి. భారతదేశంలో బడ్జెట్ ఫ్రెండ్లీ కారు అంటే అందరికీ టక్కున గుర్తు వచ్చే మారుతీ సుజుకీ స్విఫ్ట్ 2024వ సంవత్సరంలో మారుతి సుజుకి స్విఫ్ట్ ఆగస్ట్ మినహా మిగిలిన అన్ని నెలలు కార్ల అమ్మకాల్లో మొదటి మూడు స్థానాల్లో స్థిరంగా ఉంది. అయితే కార్ల అమ్మకాల్లో స్థిరంగా నిలబడాలనే ఉద్దేశంలో తాజాగా స్విఫ్ట్ సీఎన్‌జీ వేరియంట్‌ను లాంచ్ చేశారు. స్విఫ్ట్ సీఎన్‌జీ వేరియంట్ ధర రూ. 8.20 లక్షలుగా ఉంది. ఈ కారు టాటా టియాగో సీఎన్‌జీ, గ్రాండ్ ఐ10 నియో సీఎన్‌జీలకు గట్టి పోటీనివ్వనుంది. ఈ నేపథ్యంలో మారుతీ సుజుకీ స్విఫ్ట్ సీఎన్‌జీ వేరియంట్ గురించి మరిన్ని వివరాలను తెలుసుకుందాంస్విఫ్ట్ సీఎన్‌జీ కారు 5700 ఆర్‌పీఎం వద్ద 69 బీహెచ్‌పీ, 2900 ఆర్‌పీఎం వద్ద 101.8 ఎన్‌ఎం టార్క్ అవుట్‌పుట్‌తో వస్తుంది. 1.2 లీటర్ 3-సిలిండర్ జెడ్ సిరీస్ పెట్రోల్ ఇంజన్




ద్వారా శక్తిని పొందుతుంది. ఈ కారు 5-స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్‌మిషన్‌తో వస్తుంది. అలాగే కిలో సీఎన్‌జీకు 32.85 కిమీ మైలేజీని అందిస్తుంది. పెట్రోల్ వేరియంట్‌తో పోలిస్తే ఈ కారు ఆరు శాతం తక్కువ నిర్వహణ వ్యయం అవుతుందని నిపుణులు చెబుతున్నారు. ఈ కారు గురించి మారుతీ సుజుకీ ఇండియా లిమిటెడ్ మార్కెటింగ్, సేల్స్ సీనియర్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పార్థో బెనర్జీ మాట్లాడుతూ 2025 ఆర్థిక సంవత్సరంలో జరిగే అమ్మకాల్లో సీఎన్జీ వాహనాల వాటా 33 శాతంగా ఉంటుందని చెప్పారు. స్విఫ్ట్ సీఎన్‌జీ డెలివరీలు సెప్టెంబర్ 14 నుంచి గుజరాత్ నుండి ప్రారంభమవుతాయి. 2024 ఆర్థిక సంవత్సరంలో మారుతీ సుజుకి 4.77 లక్షల సీఎన్‌జీ వాహనాలను విక్రయించింది. అలాగే 2025 ఆర్థిక సంవత్సరంలో 6 లక్షల యూనిట్లను లక్ష్యంగా పెట్టుకుంది. స్విఫ్ట్ సీఎన్‌జీ కారులో ఆరు ఎయిర్‌బ్యాగ్‌లు, ఎలక్ట్రానిక్ స్టెబిలిటీ ప్రోగ్రామ్ ప్లస్, హిల్ హోల్డ్ అసిస్ట్, ఆటోమేటిక్ క్లైమేట్ కంట్రోల్, రియర్ ఏసీ వెంట్, వైర్‌లెస్ ఛార్జర్, 60: 40 స్ప్లిట్ రియర్ సీట్లు, కనెక్టెడ్ టెక్నాలజీతో కూడిన 7 అంగుళాల ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్ వంటి ఫీచర్లు ఆకట్టుకుంటాయి. స్విఫ్ట్ సీఎన్‌జీ మూడు ట్రిమ్‌లలో అందుబాటులో ఉంటుంది. వీ, వీ(ఓ), జెడ్ వేరియంట్స్‌లో కొనుగోలుదారులకు అందుబాటులో ఉంటాయి. స్విఫ్ట్ సీఎన్‌జీ కారు ప్రారంభ ధర రూ. 8.20 లక్షల నుంచి రూ. 9.20 లక్షల వరకు ఉంటుంది.

# తగ్గనున్న పెట్రోల్.. డీజిల్ ధరలు..

త్వరలో పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గే అవకాశం ఉందని కేంద్ర పెట్రోలియం శాఖ కార్యదర్శి పంకజ్ జైన్ పేర్కొన్నారు. అంతర్జాతీయంగా బ్యారెల్ క్రూడాయిల్ ధరలు ప్రస్తుతం 70-72 డాలర్ల వద్ద ట్రేడవుతున్నది. మరికొన్ని రోజులు ఇదే పరిస్థితి కొనసాగితే కేంద్ర ప్రభుత్వ చమురు సంస్థలు పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించే అవకాశం ఉందన్నారు. గ్లోబల్ మార్కెట్లో క్రూడాయిల్ ధర మూడేండ్ల కనిష్ట స్థాయికి పడిపోయింది. 2021 డిసెంబర్ తర్వాత గత మంగళవారం బ్యారెల్ ముడి చమురు 70 డాలర్ల మార్కు కంటే దిగువకు పడిపోయింది.



అంతర్జాతీయంగా ఆర్థిక రంగంలో కొనసాగుతున్న మందగమనం వల్లే క్రూడాయిల్ ధర తగ్గుతుందని తెలుస్తోంది.ధరల తగ్గుదలకు అనుగుణంగా క్రూడాయిల్ ఉత్పత్తి తగ్గించాలని ఒపెక్ ం దేశాలు భావిస్తున్నాయి. కానీ భారత్ ఉత్పత్తి పెంచాలని కోరుతున్నది. మరోవైపు తక్కువ ధరకు లభిస్తున్న రష్యన్ ఆయిల్ వీలైనంత ఎక్కువ దిగుమతి చేసుకోవాలని చమురు సంస్థలు చూస్తున్నాయని పంకజ్ జైన్ చెప్పారు. సార్వత్రిక ఎన్నికల ముంగిట గత మార్చిలో కేంద్రం లీటర్ పెట్రోల్, లీటర్ డీజిల్ ధరలు రూ.2 చొప్పున తగ్గించింది. తాజాగా జమ్ముకశ్మీర్, హర్యానా, మహారాష్ట్ర వంటి కీలక రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు జరుగుతుండటంతో మరోమారు పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గుతాయని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

# ఇషాన్ సంచలన ఇన్నింగ్స్..


దేశవాళీలో ప్రతిష్టాత్మకమైన దులీప్ ట్రోఫీలో యువ వికెట్ కీపర్ ఇషాన్ కిషన్ శతకంతో చెలరేగాడు. అనంతపురం వేదికగా ఇండియా-బీతో జరుగుతున్న మ్యాచ్‌లో అద్భుత ఇన్నింగ్స్‌తో ఆకట్టుకుంటున్నాడు. 120 బంతుల్లో సెంచరీ అందుకున్నాడు. 14 ఫోర్లు, రెండు సిక్సర్లతో విజృంభిస్తున్నాడు. గాయం కారణంగా దులీప్ ట్రోఫీ తొలి రౌండ్‌కు దూరమైన ఇషాన్ కిషన్ రెండో రౌండ్‌లో ఇండియా-సీ తరఫున బరిలోకి దిగాడు. కుదురుకున్న సహచరులు స్వల్పవ్యవధిలోనే వరుసగా వెనుదిరిగి.. ప్రత్యర్థి పైచేయి సాధిస్తున్న తరుణంలో క్రీజులోకి అడుగుపెట్టిన ఇషాన్ కిషన్ ధనాధన్ ఇన్నింగ్స్‌తో విజృంభించాడు. 48 బంతుల్లో హాఫ్ సెంచరీ బాదాడు. ఆ తర్వాత కాస్త స్పీడ్ తగ్గించినా నిలకడగా పరుగులు సాధించి మూడంకెల స్కోరు అందుకున్నాడు. దులీప్ ట్రోఫీలో ఇషాన్ కిషన్ మొదట ఇండియా-డీ జట్టుకు ఎంపికయ్యాడు. కానీ బుచ్చిబాబు టోర్నమెంట్‌లో అతను గాయపడ్డాడని, ఇషాన్ స్థానంలో సంజు శాంసన్‌ను బీసీసీఐ ఎంపిక చేసింది. బంగ్లాదేశ్‌తో తొలి టెస్టుకు సెలక్ట్ అయిన



ఆటగాళ్లు జట్లను వీడటంతో మంగళవారం అప్‌డేటెడ్ టీమ్స్ జాబితాను విడుదల చేసింది. దీనిలో ఇషాన్ కిషన్ పేరు లేదు. కానీ అతను సీ జట్టు తరఫున ఇవాళ బరిలోకి దిగాడు. కాగా, టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన ఇండియా-సీకి ఆదిలోనే చుక్కెదురైంది. కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ రిటైర్డ్ హర్ట్‌గా వెనుదిరిగాడు. పరుగు కోసం ప్రయత్నిస్తూ రుతురాజ్ చీలమండలానికి గాయమైంది. ఈ దశలో బ్యాటింగ్‌కు వచ్చిన రజత్ పటిదార్ (40బీ 67 బంతుల్లో, 8 ఫోర్లు) మరో ఓపెనర్ సాయి సుదర్శన్ (43బీ 75 బంతుల్లో, 8 ఫోర్లు)తో కలిసి ఇన్నింగ్స్ చక్కదిద్దాడు. అయితే వీరిద్దరు అర్ధశతకాల చేరువవుతున్న క్రమంలో ముకేశ్ కుమార్, నవదీప్ సైని చెరో వికెట్ తీసి దెబ్బకొట్టారు. దీంతో ఒక్క పరుగు వ్యవధిలోనే పటిదార్, సుదర్శన్ వెనుదిరిగారు. ఈ స్థితిలో క్రీజులోకి వచ్చిన ఇషాన్ కిషన్.. ఇంద్రజిత్ (62 నాటౌట్‌బీ 123 బంతుల్లో, 6 ఫోర్లు) స్కోరుబోర్డు ముందుకు నడిపిస్తున్నాడు. ప్రస్తుతం ఇండియా-సీ 64 ఓవర్లకు 272/2 స్కోరు చేసింది.

# స్పోర్ట్స్

## ఆస్ట్రేలియాతో 28 పరుగుల తేడాతో ఇంగ్లండ్ ఓటమి




ఆస్ట్రేలియాతో నిన్న జరిగిన టీ20 మ్యాచ్‌లో ఇంగ్లండ్ జట్టు 28 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. తద్వారా మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో ఆసీస్ 1-0 ఆధిక్యంలోకి వెళ్లింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా.. ట్రావిస్ హెడ్ (23 బంతుల్లో 59బీ 8 ఫోర్లు, 4 సిక్సర్లు) ఊచకోత కోయడంతో 19.3 ఓవర్లలో 179 పరుగులకు ఆలౌటైంది. ఆసీస్ ఇన్నింగ్స్‌లో మాథ్యూ షార్ట్ (41), జోష్ ఇంగ్లిస్ (37) ఓ మోస్తరు పరుగులు చేశారు. ఇంగ్లండ్ బౌలర్లలో లివింగ్‌స్టోన్ 3, జోఫ్రా ఆర్చర్, సకీబ్ మహమూద్ తలో 2, సామ్ కర్రన్, ఆదిల్ రషీద్ చెరో వికెట్ పడగొట్టారు. ఆసీస్ బౌలర్లు సమిష్టిగా రాణించడంతో 19.2 ఓవర్లలో 151 పరుగులకు ఆలౌటైంది. సీన్ అబాట్ 3, హాజిల్‌వుడ్, జంపా చెరో 2, బార్ట్‌లెట్, గ్రీన్, స్టోయినిస్ తలో వికెట్ పడగొట్టారు. ఇంగ్లండ్ ఇన్నింగ్స్‌లో లివింగ్‌స్టోన్ (37), ఫిలిప్ సాల్ట్ (20), సామ్ కర్రన్(18), జోర్డన్ కాక్స్ (17), జేమీ ఓవర్టన్ (15), సాకిబ్ మహమూద్ (12) మాత్రమే రెండంకెల స్కోర్లు చేయగలిగారు. ఇరు జట్ల మధ్య రెండో టీ20 సెప్టెంబర్ 13న జరుగుతుంది. ఈ మ్యాచ్‌లో ఇంగ్లండ్ టీమ్ హ్యాట్రిక్ వికెట్లు తీసింది. ఆసీస్ ఇన్నింగ్స్ 18వ ఓవర్ చివరి రెండు బంతులకు.. 19వ తొలి బంతికి ఇంగ్లండ్ బౌలర్లు వికెట్లు తీశారు. 18వ ఓవర్‌లో సీన్ అబాట్, జేవియర్ బార్ట్‌లెట్‌లను జోఫ్రా ఆర్చర్.. 19వ ఓవర్ తొలి బంతికి కెమరూన్ గ్రీన్‌ను సాకిబ్ మహమూద్ ఔట్ చేశారు. ఈ ముగ్గురూ క్లీన్ బౌల్డ్ కావడం? గమనార్హం. ఈ మ్యాచ్‌లో ఇంగ్లండ్ ఓడినప్పటికీ ఇదొక్కటే చెప్పుకోదగ్గ ప్రదర్శన. ఆసీస్ ఆటగాడు ట్రావిస్ హెడ్ తన సహజ సిద్ధమైన హిట్టింగ్‌తో ఇంగ్లండ్ బౌలర్లను భయపెట్టారు. హెడ్.. సామ్ కర్రన్ వేసిన ఓ ఓవర్‌లో ఏకంగా 30 పరుగులు రాబట్టాడు. ఇందులో మూడు ఫోర్లు, మూడు సిక్సర్లు ఉన్నాయి. హెడ్.. ఆసీస్ తరఫున అంతర్జాతీయ టీ20ల్లో ఒకే ఓవర్‌లో అత్యధిక పరుగులు సాధించిన ఆటగాడిగా రికార్డుల్లోకెక్కాడు. హెడ్ కంటే ముందు పాంటింగ్, డేనియల్ క్రిస్టియన్, ఆరోన్ ఫించ్, మిచెల్ మార్ష్ ఒకే ఓవర్‌లో 30 పరుగులు బాదారు.

# సెమీస్‌కు దూసుకెళ్లిన భారత హాకీ జట్టు

ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీలో భారత హాకీ జట్టు జైత్రయాత్ర కొనసాగుతోంది. చైనా వేదికగా జరుగుతున్న ఈ టోర్నీలో హర్మన్‌ప్రీత్ సింగ్ సారథ్యంలోని భారత్ సెమీఫైనల్స్‌కు దూసుకెళ్లింది. గురువారం దక్షిణ కొరియాతో జరిగిన మ్యాచ్‌లో 3-1తో సత్తాచాటి సెమీస్‌కు అర్హత సాధించింది. ఈ టోర్నీలో భారత జట్టుకు ఇది వరుసగా నాలుగో విజయం. తొలి మ్యాచ్‌లో ఆతిథ్య జట్టు చైనాను 3-0తో ఓడించిన భారత్, రెండో మ్యాచ్‌లో జపాన్‌ను 5-1తో చిత్తు చేసింది. ఇక బుధవారం జరిగిన మూడో మ్యాచ్‌లో మలేషియాపై సంచలన ప్రదర్శన చేసింది. 8-1 తేడాతో మలేసియాను మట్టికరిపించింది. అదే జోరును దక్షిణకొరియాపై కూడా కొనసాగించింది. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ రెండు గోల్స్‌తో విజయంలో ప్రధాన



పాత్ర పోషించాడు. అయితే భారత్ ఖాతా తెరిచింది మాత్రం అరైజీత్ సింగ్ హుందాల్. మ్యాచ్ ప్రారంభమైన కాసేపటికే ప్రత్యర్థి గోల్ పోస్ట్‌లోకి అతను బంతిని పంపాడు. 8వ నిమిషంలోనే గోల్ సాధించి సత్తాచాటాడు. ఒక్క నిమిషం వ్యవధిలోనే హర్మన్‌ప్రీత్ సింగ్ గోల్ కొట్టి భారత్ ఆధిక్యాన్ని రెట్టింపు చేశాడు. 43వ నిమిషంలో హర్మన్ మరో గోల్ సాధించాడు. మరోవైపు ప్రత్యర్థి జట్టు 30 నిమిషంలో ఖాతా తెరిచింది. జిహున్ యాంగ్ పెనాల్టీ కార్నర్ మీదుగా గోల్ కొట్టాడు. కాగా, భారత్ తమ చివరి గ్రూప్ మ్యాచ్‌లో పాకిస్థాన్‌తో శనివారం తలపడనుంది. ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీలో ఆరు జట్లు పోటీపడుతున్నాయి. ఈ టోర్నీ రౌండ్ రాబిన్ ఫార్మాట్‌లో నిర్వహిస్తున్నారు. తొలి నాలుగు స్థానాల్లో నిలిచిన జట్లు సెమీఫైనల్స్‌కు అర్హత సాధిస్తాయి




Printed, published and Owned by Tarigoppula Mahender, Printers Karshak Art Printers,Hyderabad
and Published by office 2-6-376, Jaipuri Colony, Nagole Village, Uppal Mandal, District Ranga Reddy,Post GSI, 500068-Telangana
RNI No. APTEL/2012/46853. E Mail. ID: prajaswecha@gmail.com, Web Site, www.prajaswecha.com cell 9381910611,7989289492